నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాలకూ లబ్ధి

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- కొనసాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్





వజ్రకరూరు మండలం రాగులపాడులో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ   బ్రహ్మసముద్రం: బుక్‌లెట్లు అందజేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి

వజ్రకరూరు: రాష్ట్రంలోని పేదలకు రానున్న రోజుల్లో మరింత మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగనమోహన్‌రెడ్డి ఆలోచన అని మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం రాగులపాడు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ముందుగా ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.4.65 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చారన్నారు. అనంతరం గ్రామంలోని మెయిన్‌బజార్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసా ద్‌రెడ్డి,మండలపార్టీప్రధాన కార్యదర్శిమధుసూధన్‌రెడ్డి, ఉపసర్పంచు రామాంజనేయులు, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, సచివాలయ కన్వీనర్ లాలుస్వామి, కిసాన్ సెల్ కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నరసింహారెడ్డి, రామాంజనేయులు, యువజన విభాగం ఉపాధ్యక్షుడు వీరాంజి, సర్పంచులు మోనాలిసా, భూమా కమలమ్మ పాల్గొన్నారు.

విడపనకల్లు: హావళిగి సచివాలయం1 పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీటీసీలు రాజమ్మ, కళావతి, సర్పంచు గీతమ్మ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, రాజశేఖర్, రఘు రామయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తగ్గుపర్తి గ్రామంలో సుమారు రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలంయలో ఈఓఆర్‌డీ మాధవరెడ్డితో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేశారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాస్, కన్వీనర్ మచ్చన్న, పార్టీ మండల కార్యదర్శి నరేంద్ర, అంకంపల్లి సర్పంచ్ రుద్రానంద పాల్గొన్నారు.

కూడేరు: కొర్రకోడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ నారాయణరెడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ , ఎంపీటీసీ సభ్యుడు శివలాల్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, మండల కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, రామ్మోహన్, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సొసైటీ ప్రెసిడెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: జగనన్నతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సంతే కొండాపురం గ్రామ పంచాయతీలో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. నాయకులు ఈశ్వర్‌రెడ్డి, పాతలింగప్ప, వైఎస్సార్ సీపీ మండల యూత్ కన్వీనర్ రాము, వెంకటేశులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరవీధిలోని సచివాలయం-9, మండల పరిధిలోని దురదగుంట గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, కో ఆప్షన్ మెంబర్ మమత పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డి-2 గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మహదేవమ్మ తదితరులు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ లింగప్ప, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం సచివాలయం-2 పరిధిలోని ఓబగానిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, నాయకులు హరినాథ్, ఎంపీటీసీ బసప్ప, నాగన్న, చెన్నకేశవులు, హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సచివాలయాల కన్వీనర్ తిమ్మరాజు, కన్వీనర్ శివన్న యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతర్లపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పోస్ట్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ బాబురావు, బాబు, కరియన్న, మల్లయ్య, గౌరయ్య, కరిడిపల్లి దుర్గేష్, నరసింహప్ప పాల్గొన్నారు.

ఉరవకొండ: వెలిగొండ గ్రామ సచివాలయంలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి స్థానిక సచివాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ వీరాంజినేయులు అధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, పార్టీ మండల రూరల్ అధ్యక్షులు సుంకన్న, పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, సమన్వయకర్త ఓబన్న, నాయకులు భీమేష్‌బాబు, ధనుంజయ, వడ్డే ఆంజనేయులు, నాగప్ప పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా 9వ సచివాలయం పరిధిలోని 13, 14 వార్డుల్లోని లబ్ధిదారులకు దాదాపు రూ.38 కోట్ల లబ్ధి చేకూరినట్లు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి తెలిపారు. పట్టణంలోని 9వ సచివాలయంలో బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వార్డు కౌన్సిలర్ ప్రతాప్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలి బాషా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, గోవిందరాజులు, ఫక్రుద్దీన్, డిష్ గోవిందు, షబ్బీర్, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని పల్లేపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యకక్రమంలో భాగంగా పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరాజరెడ్డి, ఎంపీటీసీ రాజు మండల కన్వీనర్ మల్లికార్జున, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని పెనకలపాడు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి సర్పంచు రామాంజినేయులు, వైస్ సర్పంచ్ అనిల్, ఎంపీటీసీ టీ.సుంకన్న, మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, కో-ఆప్షన్ సభ్యుడు సర్మస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవి, పెన్నోబలేసు, డీలర్ శివన్న, ఈశ్వర్‌రెడ్డి, హనుమంతరాయుడు పాల్గొన్నారు.

రాయదుర్గం: డి హీరేహాళ్ మండలంలోని మడేనహళ్లి, గుమ్మఘట్ట మండలం మారెంపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎం వన్నూర్ స్వామి, గౌని కాంతారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, సర్పంచులు బేలోడు ఉమేష్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, బొమ్మన్న, పరమేష్, మారెంపల్లి ఎంపీటీసీ వీరన్న, మాజీ సర్పంచ్ వెంకటేశులు పాల్గొన్నారు.



వెలిగొండలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు



డీ హీరేహాళ్‌లో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు









రాయదుర్గం 14వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ, పెనకలపాడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, తగ్గుపర్తిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం, కూడేరు: కొర్రకోడులో పార్టీ జెండావిష్కరణ

జగనన్న పాలన సువర్ణయుగం

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం కొనకొండ్లలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి, గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. జగన్ పాలనలో విద్యా, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చివేల రూ.కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. జగన్ సర్కారు చర్యలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని గుర్తు చేశారు. ,గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల చెంతకే పథకాలు అందుతుట్లు వెల్లడించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్కరూపాయి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా పథకాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొనకొండ్ల సంజప్ప, మాజీ సర్పంచు దాసరి గోవిందు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రంగనాథ్‌యాదవ్, బీసీసెల్ కార్యదర్శి చైతన్యకుమార్, సచివాలయకన్వీనర్లు వడ్డె లింగరాజు, వాల్మీకి గోవిందు, స్థానిక నాయకులు కిష్టప్ప, చాకలి శివ,బాలు, మండల నాయకులు వైద్యనాథరెడ్డి, ప్యాపిలికిష్టప్ప ,ప్యాపిలి ర మేష్, ఖాజాపీరా, అర్జున్, చంద్రానాయక్, రాకెట్లబాబు, సురేష్, రామాంజినేయులు పాల్గొన్నారు.



కొనకొండ్లలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తదితరులు

కులగణన సర్వే పక్కాగా నిర్వహించండి

ఉరవకొండ: కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రత్యేక అధికారిణి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బుకొఠారి తెలిపారు. బుధవారం ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే సర్వేను వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు వారం రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యలయంలో గురువారం కులగణన సర్వేపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. ఆవులదట్ల, నాగిరెడ్డిపల్లి, వడ్రహొన్నూరు, వేపరాళ్ల, 74 ఉడేగోళం, బీఎన్ హళ్లి, డి.కొండాపురం సచివాలయాల పరిధి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 3:30 గంటల వరకూ శిక్షణ ఇస్తామన్నారు. బొందనకల్లు, చదం గొల్లలదొడ్డి, మల్లాపురం, మెచ్చిరి, పల్లేపల్లి , టి.వీరాపురం , జుంజురాంపల్లి సచివాలయాల సిబ్బందికి మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ శిక్షణ ఉంటుందన్నారు.

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణంలోని డ్వామా హాల్‌లో గురువారం కులగణన సర్వే నిర్వహణపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు పూర్తి స్థాయి శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఇన్‌చార్జ్ కమిషనర్ సురేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 1 నుంచి 9వ సచివాలయం పరిధిలోని సిబ్బంది, వార్డు వలంటీర్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 9 నుంచి 18వ సచివాలయంకు సంబంధించి సిబ్బంది, వలంటీర్లకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ తరగుతలకు సచివాలయ ఉద్యోగులు, వార్డు వలంటీర్లందరూ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుందన్నారు.

శెట్టూరు: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో కుల గణన సర్వే నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కుల గణనపై యాటకల్లు, చిన్నంపల్లి, కైరేవు, చెర్లోపల్లి, లక్ష్మంపల్లి, బచ్చేహళ్ళి, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, వలంటీర్లుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బు కొఠారి

సంక్షిప్త సమాచారం

బోధన నైపుణ్యాన్ని పెంపొందించుకోండి

కూడేరు: మారుతున్న సిలబస్‌కు అనుగుణంగా బోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని లిప్(లర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం) శిక్షణా కార్యక్రమ జిల్లా పరిశీలకులు జయరాం ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కూడేరు హైస్కూల్‌లో కాంప్లెక్స్ స్థాయిల్లో 6,7,8 తరగతులకు తెలుగు సబ్జెక్ట్ బోధించే ఆత్మకూరు,కూడేరు, బెలుగుప్ప మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కంబదూరు: అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యాన్ని కంబదూరు పోలీసులు పట్టుకున్నారు. కురుగుంటకు చెందిన రాజేష్ అనే వ్యక్తి అనంతపురం నుంచి రేషన్ బియ్యాన్ని వాహనంలో అక్రమంగా కర్ణాటకకు తరలిస్తుండగా కంబదూరు పోలీసులు బుధవారం కంబదూరు పోలీసు స్టేషన్ వద్ద పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 22 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుళ్ల జాఫర్, రమేష్, కానిస్టేబుల్ మల్లయ్య, హోంగార్డు వెంకటేశులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం: కడుపునొప్పి తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లికి చెందిన చిత్తమ్మ (35)కు 15 ఏళ్ల క్రితం దొణస్వామి అనే వ్యక్తితో వివాహమైంది. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తె ఉన్నారు. రెండేళ్లుగా చిత్తమ్మ కడుపునొప్పితో బాధపడుతోంది. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా నయం కాలేదు. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింగి. కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కోసం అనంతపురం తరలించారు.

నేడు వాహనాల వేలం

బొమ్మనహాళ్: అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 2 కార్లను గురువారం ఉదయం 10:30 గంటలకు పోలీస్ స్టేషన్ వద్ద వేలం వేస్తామని ఎస్‌ఐ శివ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.3 వేల రుసుము చెల్లించాలని సూచించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

కంబదూరు: మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి విగ్రహంతో పాటు వరసిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి , నవగ్రహాలు, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

ప్రకృతి వ్యవసాయం ద్వారానే లాభాలు

కుందుర్పి: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండ్ల తోటలు, కూరగాయల సాగులో ఆశించిన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖఅధికారి మహేష్, ఆర్‌డీటీ ఎకాలజీ ఎస్టీఓ రామాంజినేయులు సూచించారు. బుధవారం మండలంలోని జంబుగుంపల పంచాయతీలో ఏఎఫ్ ఎకాలజీ పర్యవేక్షణలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఆర్‌డీటీ ఎకాలజీ ప్రతినిధులు పై పంచాయతీలో వాటర్‌షెడ్డు కింద 90 శాతం బిందుసేద్యం పరికరాలు, పండ్లమొక్కలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పరికరాలు అందించామని, పండ్ల మొక్కలను కూడా త్వరలో అందిస్తామన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, సర్పంచ్ గంగాధర తదితరులు ఉన్నారు.

సహకార సంఘం బలోపేతానికి కృషి

బొమ్మనహాళ్: అందరూ సమష్టిగా పనిచేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతానికి కృషి చేద్దామని సంఘం అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సుందర రాజారావు సూచించారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ సహకార సంఘం కార్యాలయంలో 70వ అఖిల భారత సహకర వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు విరివిగా రుణ సదుపాయం కల్పించి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంజీవ రెడ్డి, సీఈఓ హనుమంతు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, సిందిగేరి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రంథాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న కార్యదర్శి రమ

కంబదూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి గ్రంథాలయంలోని పుస్తకాల వివరాలను గ్రంథాలయాధికారి సత్యంబాబును అడిగి తెలుసుకున్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించండి



అంగన్‌వాడీ సిబ్బందికి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: గ్రామీణ ప్రాంతలల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ సిబ్బందిపై ఉందని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కళ్యాణదుర్గంలోని ఐసీడీసీ కార్యాలయంలో అంగన్వాడీ, సూపర్‌వైజర్లకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రీడ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి




నీటిని పారబోయిస్తున్న వైద్య సిబ్బంది

ఉరవకొండ: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమిద్యాల గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇళ్లలో వారానికి పైగా నిల్వ ఉన్న నీటిలో వృద్ధి చెందిన లార్వా ప్రత్యక్షంగా ప్రజలకు చూపించి ఆనీటిని పారవేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, కార్యదర్శి బాషా, హెల్త్ అసిస్టెంట్ ముకుంద, ఎంఎల్‌హెచ్‌పీ భవాని పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలిస్తాం

ఉరవకొండ: ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు చేసుకున్న దరఖాస్తులను త్వరలో పరిశీలించి ఆమోదిస్తామని తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఈడీటీ మునీంద్ర తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఓటరు జాబితా సవరణపై అభ్యంతరాలను రాజకీయ పార్టీల నాయకులతో అడిగి తెలుసుకున్నారు. ఈడీటీ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 26,114 ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోగా, ఇందులో 2,215 దరఖాస్తులు తిరస్కరించి 16,660 దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇంకా 7,229 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచామన్నారు.

ఎన్నికల నియమావళి మేరకు ఒకరికి ఒకే ఓటు



మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కరుణ కుమారి

రాయదుర్గం రూరల్: ఎన్నికల నియమావళి ప్రకారం ఒకరికి ఒకే ఓటు ఉండాలి. అందులో భాగంగా అన్ని పార్టీల నాయకులు తప్పుల్లేని ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలని ఆన్ సెట్ సీఈఓ , ఈఆర్‌ఓ కరుణకుమారి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం అన్ని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ తప్ప మిగిలిన పార్టీల నాయకులు బీఎల్‌ఏలను నియమించలేదన్నారు. మిగిలిన పార్టీల నాయకులు కూడా బీఎల్‌ఏలను నియమించాలని సూచించారు. ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఓటరు నమోదుకు 12,110 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో 11,381 జాబితాలో చేర్చినట్లు తెలిపారు. 433 సైట్‌లో సిద్ధంగా ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న 264 దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఓబుళేసు, బ్రహ్మయ్య, రజాక్ వలి, బాలఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

కణేకల్లు: మండలంలోని నాగేపల్లి గ్రామ శివారులో వేదవతి హగిరి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.10 వేల జరిమానా విధించామన్నారు.

మందుల దుకాణాల్లో తనిఖీలు

రాయదుర్గం: కర్ణాటక సరిహద్దున ఉన్న డి. హీరేహాళ్ మండలంలోని పలు మెడికల్ షాపుల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు బుధవారం ఉదయం తనిఖీలు చేపట్టారు. డాక్టర్ నిర్దేశించిన చీటి లేకుండా మందుల విక్రయం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, మండల వ్యాప్తంగా ఐదు దుకాణాలు ఉండగా పీఓ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టింది. విషయం తెలుసుకున్న రెండు దుకాణాల నిర్వాహకులు వెంటనే తలుపులు వేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. అనంతరం ఆర్‌ఎంపీ క్లినిక్‌లనూ తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా ఆర్‌ఎంపీలకు సూచించారు. మోతాదుకు మించి ఇష్టారాజ్యంగా సూదులు వేయడం, గ్లూకోజ్ బాటిల్ పెట్టడం, యాంటీబయోటిక్స్ అంటగట్టే విధానాలు మానుకోవాలన్నారు. తనిఖీల్లో స్థానిక వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొనకొండ్లలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

వజ్రకరూరు: కొనకొండ్ల గ్రామ సచివాలయం-3 పరిధిలో గురువారం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం జరుగనున్నట్లు ఎంపీపీ రమావత్ దేవి, పార్టీ మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఉరవకొండలో టీడీపీ షాక్

- వైఎస్సార్‌సీపీలోకి మైనార్టీ నేత షమ్ము



షమ్మును పార్టీలోకి ఆహ్వానిస్తున్న యువనేత ప్రణయ్ రెడ్డి

ఉరవకొండ: పట్టణంలో టీడీపీకి మరో షాక్ తగిలింది. టీడీపీ మైనార్టీ విభాగం ముఖ్య నేత బెళగల్ షమ్ము బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మన్, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి పార్టీ కండువా వేసి షమ్మును సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో పాటు నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు షమ్ము తెలిపారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, మైనార్టీ నాయకులు మోమిన్ జిలాన్, వడ్ల సలీం, అయ్యూర్‌దాదు, జెండా జిలాన్, పామిడి నూర్, అన్వర్, శర్మాస్,జీఎంఎస్ షాకీర్, ఖాజ, సర్దాం పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఆధారంగానే పంటలు సాగు చేయాలి



మాట్లాడుతున్న ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి

కూడేరు: భూసార పరీక్ష ఆధారంగా పంటల సాగు చేస్తే పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి పేర్కొన్నారు. బుధవారం కూడేరులోని రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ విజయ కుమార్, ఏఈఓ శైలజ, ఆత్మా ఏఈఓ అనురాధ, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

వజ్రకరూరు: కొనకొండ్ల గ్రామంలో మంగళవారం రాత్రి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మంగే ఎరికలప్ప(69) తనకున్న నాలుగెకరాలతోపాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేసేవాడు. పంటలు చేతికి రాకపోవడంతో దాదాపు రూ.10.5 లక్షల దాకా అప్పులయ్యాయి. వాటిని ఎలా తీర్చాలో తెలియక మధనపడుతుండేవాడు. ఈక్రమంలో రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య నెట్టికంటమ్మ, ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ

విడపనకల్లు: పాల్తూరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణకుమారి సమక్షంలో గ్రామ సర్పంచు బీబ్లారాణి చేతుల మీదుగా బుధవారం క్షయ బాధితులకు నిత్యవసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ కుళ్లాయమ్మ, ఆరోగ్య, ఆశావర్కర్లు, వైఎస్సార్‌సీపీ నేత రాజశేఖర్ పాల్గొన్నారు.